TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

సంపుటి : 01 సంచిక : 253 | సోమవారం మే 19 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954


## గుల్జార్ హౌస్ ప్రమాద ఘటన కలచివేసింది: మోదీ



హైదరాబాద్:
చార్మినార్ పరిధి గుల్జార్‌హౌస్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదంలో పలువురి మృతి కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

2లో..

## గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటన అత్యంత బాధాకరం: రాహుల్ గాంధీ



హైదరాబాద్:
చార్మినార్ పరిధిలోని గుల్జార్‌హౌస్‌లో అగ్నిప్రమాద ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో పలువురు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మద్యం బాబులకు బిగ్ షాక్..
## తెలంగాణలో లిక్కర్ ధరలు పెంపు




హైదరాబాద్:
మందు బాబులకు తెలంగాణ ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. ఇటీవల బీర్ల ధరలు పెంచగా.. తాజాగా లిక్కర్ ధరలు హైక్ చేసింది. విస్కీ, బ్రాందీ క్వార్టర్ పై రూ.10, ఆఫ్ బాటిల్ పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 చొప్పున పెంచింది. ఈ మేరకు మద్యం దుకాణాలకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆదివారం (మే 18) సర్క్యులర్ జారీ చేసింది. ఈ పెరిగిన లిక్కర్ ధరలు 2025, మే 19 నుంచి అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.అయితే.. పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా తాగే చీప్ లిక్కర్ ధరల్లో ఎటువంటి మార్పు లేదని తెలిపింది.

2లో..

## గుల్జార్‌హౌస్ అగ్ని ప్రమాదంపై
## విచారణకు సీఎం ఆదేశం




హైదరాబాద్:
గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంపై విచారణకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రమాద కారణాలపై లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదంలో 17 మంది మృతి చెందడం బాధాకరమని రేవంత్ అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియాను సీఎం ప్రకటించారు.ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించటంతో భారీ ప్రాణనష్టం తప్పిందని.. అగ్నిమాపక సిబ్బంది దాదాపు 40 మందిని ప్రాణాపాయ స్థితి నుండి సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారని సీఎం రేవంత్ అన్నారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అగ్నిమాపక బృందం తమ శక్తియుక్తులు ప్రయత్నించిందన్నారు. కాగా, చార్మినార్ గుల్జార్‌హౌస్‌లో ఇవాళ ఉదయం ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా 17మంది మృతి చెందారు. మృతుల్లో ఏడుగురు చిన్నారులు, నలుగురు మహిళలు సహా మొత్తం 17 మంది ప్రాణాలు కోల్పోయారు.మృతి చెందిన వారిలో రాజేంద్రకుమార్ (67),అభిషేక్ మోదీ (30), సుమిత్ర (65), మున్నీబాయి (72), ఆరుషి జైన్ (17), శీతల్ జైన్ (37), ఇరాజ్ (2), హర్షాలీ గుప్తా (7), రజని అగర్వాల్, అన్య మోదీ, పంకజ్ మోదీ, వర్ష మోదీ, ఇద్దిక్కి మోదీ, రిషభ్, ప్రథమ్ అగర్వాల్, ప్రాంశు అగర్వాల్ ఉన్నారు. ఫైర్ యాక్సిడెంట్ చిన్నదే అయినా భవనంలో 30 మంది ఉండటంలో భారీ ప్రాణనష్టం జరిగింది.

## గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటనపై కేసీఆర్ దిగ్భ్రాంతి



హైదరాబాద్:
చార్మినార్ సమీపంలోని గుల్జార్‌హౌస్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 17 మంది మృతి చెందడం పట్ల మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించి కాపాడాలన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు తగిన ఆర్థికసాయం అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## కరెంట్ షాక్ తో 14 గేదెలు మృతి..
## లబోదిబోమంటున్న రైతులు

మంచిర్యాల జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కరెంట్ షాక్ తో 14 గేదెలు చనిపోయాయి. ఈ ఘటన మే 18న జరిగింది. మందమర్రి మండలం అమరావతి గ్రామానికి చెందిన సుమారు 10 మంది రైతులకి చెందిన 14 గేదెలు మృతి చెందాయి. కూరగాయల తోటల పంటకు విద్యుత్ తీగలు అమర్చారు రైతులు.అయితే ప్రమాదవశాత్తు వైర్లు పక్కనున్న చెరువులో పడిపోయాయి. నీటి కోసం చెరువులో దిగిన గేదెలకు ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలగడంతో అక్కడిక్కడే మృతి చెందాయి. పాలు ఇచ్చే గేదెలు మృతి చెందడంతో కన్నీరు మున్నీరవుతున్నారు రైతులు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు రైతులు.

2 లో



## పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో అందాల భామల సందడి: తుపాకులు పట్టుకుని ఫోజులు

హైదరాబాద్:
మిస్ వరల్డ్ 2025 పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన సుందరీమణులు తెలంగాణను చుట్టేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలోని ప్రముఖ పర్యాటక స్థలాలు చార్మినార్, చౌహమహల్లా ప్యాలెస్, రామప్ప, వేయిస్థంభాల గుడి, యాదగిరి గుట్ట, పిల్లలమర్రి, ఎక్స్ పీరియం ఎకో పార్క్ వంటి స్థలాలను సందర్శించిన అందాల భామలు ఆదివారం (మే 18) హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించారు.

## ఉదయం పాతబస్తీ..మధ్యాహ్నం మైలార్ దేవ్ పల్లి..సాయంత్రం చర్లపల్లి..

### వరుస అగ్నిప్రమాదాలతో హడలెత్తిన హైదరాబాద్




హైదరాబాద్..
వరుస అగ్ని ప్రమాదాలతో హడలెత్తిపోయింది.ఉదయం చార్మినార్ దగ్గర గుల్జార్ హౌజ్ లో షార్ట్ సర్క్యూట్ తో మంటలు..మధ్యాహ్నం మైలార్‌దేవ్ పల్లిలో మూడంతస్తుల భవనంలో మరో అగ్ని ప్రమాదం..ఆదివారం సాయంత్రం చర్లపల్లిలో పెట్రోల్ బంక్ లో ఫైర్ యాక్సిడెంట్.. ఇలా ఆదివారం మొత్తం వరుస అగ్ని ప్రమాదాలతో హైదరాబాద్ ప్రజలు బెంబేలెత్తిపోయారు.
ఆదివారం ఉదయం పాతబస్తీ గుల్జార్‌హౌజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో చిన్నారులతో సహా 17 మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాద ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన 10మంది మృతిచెందడం అందరినీ కలచివేసింది. ప్రమాదంలో చనిపోయిన 17 మంది మృతుల్లో నలుగురు పురుషులు, ఐదుగురు మహిళలు, 8 మంది పదేళ్ల లోపు చిన్నారులు ఉన్నారు. మొత్తం70 ఫైర్ సిబ్బంది, 17 మంది అధికారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. 8 మంది సిబ్బంది బ్రీతింగ్ అపరాటస్ ధరించి రక్షణలో పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఉగ్రమూలాల కలకలం..
## పాక్‌కు సమాచారం చేరవేత?



సంగారెడ్డి:
జిల్లాలో ఉగ్రమూలాల కలకలం రేగింది. కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో అస్సాం రాష్ట్రానికి చెందిన ఇస్లాం(19) అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించే క్రమంలో షాకింగ్ విషయాలు బయడపడినట్లు తెలుస్తోంది. అస్సాం పోలీసుల ఆపరేషన్ ఘోస్ట్ సిమ్ లో భాగంగా ఇస్లాం బాగోతం వెలుగులోకి వచ్చింది.అస్సాంలో గుర్తింపు కార్డులు లేకుండా సిమ్ కార్డులు తీసుకుని సంగారెడ్డి జిల్లాలో పలువురికి విక్రయిస్తున్నట్లు తెలిసింది. గతంలో అస్సాంలో మొబైల్ షాపులో పని చేసిన ఇస్లాం.. అక్కడే కొందరి గుర్తింపు కార్డులతో నకిలీ సిమ్ లు తీసుకుని అధిక ధరకు విక్రయించాడు.ప్రస్తుతం గొల్లపల్లిలో తాపీ మేస్త్రీగా పని చేస్తున్నాడు. అదే సమయంలో తన వద్ద ఉన్న నకిలీ సిమ్ కార్డులను పాకిస్తానీయులకు అమ్మినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. భారత్ ఫోన్ నెంబర్లతో పాకిస్తాన్ లో వాట్సాప్ అకౌంట్ లు క్రియేట్ కావడంతో ఈ కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు పోలీసులు.

మిగతాద్ది 2 లో

## కేంద్రం ఇచ్చిన నిధులపై శ్వేతపత్రం విడుదల చెయ్యాలి: బండి సంజయ్



హైదరాబాద్..
కేంద్రం తెలంగాణకు ఇచ్చిన నిధులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు కేంద్రమంత్రి బండి సంజయ్. కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తేనే అభివృద్ధి కానీ ఇక్కడి ప్రభుత్వం కేవలం విమర్శలకే పరిమితమవుతోందన్నారు. దీనివల్ల తెలంగాణ రాష్ట్రం నష్టపోతోందన్నారు. మీడియాతో మాట్లాడిన బండి సంజయ్..మే 22న దేశ వ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభిస్తారని చెప్పారు. తెలంగాణలోని బేగంపేట, వరంగల్, కరీంనగర్ రైల్వే స్టేషన్లను కూడా మోదీ ప్రారంభిస్తారన్నారు. తెలంగాణలో 2 వేల కోట్లతో 40 రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ల స్కీం కింద అభివృద్ధి చేస్తున్నాం. కేవలం 21 నెలల్లో కరీంనగర్ అభివృద్ధి పనులు 95 శాతం పూర్తి చేశాం.

మిగతాది 2లో

# సంపాదకీయం

## ఇది స్టేట్ ఫ్యాక్షనిజం కాదా?

వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేశ్, సుధారాణి, కృష్ణవేణి, రవీందర్‌రెడ్డి... ఇలా ఎంతమంది గొంతుకలపైకి ఫ్యాక్షన్ సర్కార్ పంజా విసిరిందో చూస్తూనే ఉన్నాము. అస్మదీయ బూతు జాగిలాలు మాత్రం ఎంతయినా పెట్రేగిపోయే వెసులు బాటును కల్పించారు. మొక్కుబడిగా ఒక్క పచ్చి బూతు జాగి లాన్ని అత్తారింటికి పంపినట్టు ఓ నాలుగు రోజులు లోపలికి పంపించి, సగౌరవంగా విడిచిపెట్టేశారు. ఈ బూతుశ్రీ కంటే కరుడుగట్టిన తీవ్రవాదులా... వంశీ, పోసాని, నందిగం వగైరాలు? కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కాకముందే చంద్రబాబు అరెస్టుకు ప్రతీకారం తీర్చుకోవాలన్న దుగ్ధ ప్రభుత్వ యంత్రాంగంలో కనిపిస్తున్నది. యెల్లో మీడియాలో జ్వలిస్తు న్నది. అందుకు అవకాశమున్నదా అనే మీమాంస అవసరం లేదు. తాము కోరుకున్నట్టుగా కేసులు రాసుకోవడానికి గత ప్రభుత్వం అమలుచేసిన మద్యం పాలసీని ఎంచుకున్నారు. నిజానికి జగన్ ప్రభుత్వ పాజిటివ్ అంశాల్లో మద్యం పాలసీ కూడా ఒకటి. ఒక పాజిటివ్ అంశాన్ని నెగెటివ్ కోణంలో చూపెట్టడానికి రోజుకో సారా మజిలీ కథను, పూటకో పుక్కిటి పురాణాన్ని ప్రభుత్వ యంత్రాంగం వండి వార్చడం, యెల్లో మీడియా వడ్డించడం ఒక దైనందిన దైవకార్యంగా చేపట్టినట్టు కనిపిస్తున్నది. తాజాగా రిమాండ్ రిపోర్టుల పేరుతో వెలువ రిస్తున్న ఫిక్షన్ సాహిత్యంతో కొంతమందినైనా గందరగోళానికి గురి చేయాలనే ఉద్దేశం కనిపిస్తున్నది.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేసిన మద్యం విధా నంలో గందరగోళానికి గురి కావలసినంత సంక్లిష్టత ఏమీ లేదు. సామాన్యుడికి కూడా అర్థమయ్యే సులభమైన విధానం అది. మద్యం మహమ్మారి విష ప్రవాహానికి సంసారాలు ఛిద్రమవు తున్నాయనే మహిళల ఆక్రందనను 'పాదయాత్ర' సందర్భంగా జగన్ గమనించారు. దీనికి ముగింపు పలకడం కోసం మద్య నిషేధం విధించాలనే ఆలోచన చేశారు. అయితే గత అనుభవాల దృష్ట్యా ఎకాయెకిన నిషేధించడం సాధ్యమయ్యే పని కాదని, ఆచరణాత్మక పద్ధతిలో దశలవారీ నిషేధాన్ని ఎంచుకున్నారు. మద్యం షాపుల సంఖ్యను తగ్గించారు. లాభాపేక్షతో దొంగ చాటు అమ్మకాలు, కల్తీ వంటివి జరగకుండా ప్రైవేట్ వ్యాపా రాన్ని తొలగించి ప్రభుత్వ పరిధిలోకి అమ్మకాలను తీసు కొచ్చారు. ఫలితంగా 43 వేల బెల్ట్‌షాపులను విజయవంతంగా మూసివేయడం సాధ్యపడింది. విచ్చలవిడిగా మద్యం తయారీని నిరుత్సాహపరచడానికి ఒక్క డిస్టిలరీకి కూడా కొత్తగా అనుమతి నీయలేదు. మద్యం దుకాణాల సంఖ్యను కూడా గణనీయంగా పది శాతం కంటే ఎక్కువగానే తగ్గించారు. వాటికి అనుబంధంగా ఉండే పర్మిట్ రూములూ మూతపడ్డాయి. దుకాణంలో అమ్మ కాలు జరిగే సమయాన్ని తగ్గించి, రాత్రి 9 గంటలకే మూసే శారు. టీడీపీ హయాంలో అనధికారికంగా 24 గంటలూ మద్యం అమ్మకాలు సాగేవి. వ్యాపారులంతా టీడీపీ అనుయాయులే కనుక, పైదాకా మామూళ్లు ఇచ్చేవారే కనుక ఈ వేళల నియంత్రణ సాధ్యం కాలేదు.

జగన్ ప్రభుత్వ చర్యల పర్యవసానంగా మద్యం విక్రయాలు గణనీయంగా పడిపోయాయి. చంద్రబాబు సర్కార్ చివరి సంవత్సరంలో (2018%-%2019) ఐఎమ్ఎఫ్ఎల్, బీర్లు కలిపి 6 కోట్ల 61 లక్షల కేసుల అమ్మకాలు జరిగితే, జగన్ ప్రభుత్వ చివరి సంవత్సరానికి (2023%-%24) 4 కోట్ల 44 లక్షలకు పడిపోయింది. అంటే అమ్మకాల్లో మూడో వంతు తగ్గింది. దశలవారీ మద్య నిషేధం అనే జగన్ సర్కార్ పెట్టుకున్న ఒక లక్ష్యంలో దీన్నొక పెద్ద ముందడుగుగా పరిగణించాలి.వినియోగం ఇంత తగ్గినా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గలేదు. పైపెచ్చు గణనీయంగా పెరిగింది. మద్యాన్ని తయారు చేసే డిస్టిలరీలకు కొత్తగా ఒక్క అనుమతిని కూడా జగన్ ప్రభుత్వం ఇవ్వలేదు. అధిక లాభాలకోసం విచ్చలవిడిగా అమ్మకాలు సాగించే ప్రైవేట్ వ్యక్తులను ఈ వ్యాపారం నుంచి తప్పించారు. మొత్తం విధానం ఇంత పారదర్శకంగా ఉన్న పుడు స్కామ్ ఎక్కడ జరిగే అవకాశముందన్న ప్రశ్నల జోలికి కూటమి సర్కార్ గానీ, దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం కానీ వెళ్లదలచుకోలేదు.జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబును అరెస్టు చేశారు కనుక, ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవలసిందే, కేసులు నడపాల్సిందే అన్నట్టుగా వారి వైఖరి కనబడుతున్నది. మద్యం అమ్మకాల్లో జగన్ ప్రభుత్వం 3 వేల కోట్ల స్కామ్‌కు పాల్పడిందని అధికారంలోకి వచ్చిన నెల రోజులకే చంద్రబాబు తేల్చిపారేశారు. జూలైలో శ్వేతపత్రం పేరుతో జరిగిన కార్యక్ర మంలో ఆయన ఈ లెక్క చెప్పారు. ఆయన నోటివెంట వచ్చిన 'అంకె'ను నిజం చేయడానికి దర్యాప్తు బృందం ఇప్పుడు కథలు అల్లుతున్నట్టు కనిపిస్తున్నది. ఈ కేసులో ప్రభుత్వ ఖజానా నుంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి తీసుకున్న నిర్ణయం ఏమన్నా ఉన్నదా? నిబంధనలకు విరుద్ధంగా ప్రజా ధనాన్ని ఎవరికైనా దోచిపెట్టిన అంశం ఇమిడి ఉన్నదా? లంచా లకు ఆశించి ప్రైవేట్ వ్యక్తులకు వనరుల్ని కట్టబెట్టిన వైనం ఈ కథలో కనబడుతున్నదా? మరి స్కామ్ ఎక్కడ?చంద్రబాబును అరెస్టు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఇందుకు పూర్తిగా భిన్నమైనది. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీ ఉదారంగా సాయం చేస్తున్నదనీ, ఇందులో పది శాతం నిధుల్ని సమకూర్చితే వాళ్లు 90 శాతం విడుదల చేస్తారనీ ఓ కట్టుకథను అల్లిపెట్టారు. సీమెన్స్ కంపెనీ ఆ తదనంతర కాలంలో స్వయంగా ఖండించడం వల్ల ఇది కట్టుకథని రూఢి అయింది. పది శాతం కింద రూ.371 కోట్లను విడుదల చేయాలని ముఖ్యమంత్రి కార్యా లయం నుంచి ఆర్థిక శాఖకు ఆదేశాలు వెళ్లాయి. సదరు సీమెన్స్ నిధులను విడుదల చేయకముందే పది శాతాన్ని విడుదల చేయడం నిబంధనలకు విరుద్ధమన్న అభ్యంతరాలను తోసి పుచ్చి నిధుల విడుదలకు ముఖ్యమంత్రి కార్యాలయం ఒత్తిడి చేసింది.పైగా తాము చెబుతున్న సీమెన్స్ కంపెనీకి కాదు, మధ్యలో ఓ బ్రోకర్ కంపెనీకి ఈ నిధులు బదిలీ చేశారు. అక్కడి నుంచి అందులో 241 కోట్ల రూపాయలు పుణె, అహ్మదా బాదుల్లోని షెల్ కంపెనీల ద్వారా ప్రయాణించి దుబాయ్,సింగపూర్ కంపెనీలకు చేరుకున్నాయని, ఆ పిదప చేరాల్సిన చివరి మజిలీకి కూడా చేరుకున్నాయని సీఐడీ ఆధారాలతో నిరూపించింది. 241 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్‌కు అవస రమైన పరికరాలు కొనుగోలు చేసినట్టు పుణె షెల్ కంపెనీ నకిలీ ఇన్‌వాయిస్‌లు సృష్టించి ఈడీకి దొరికిపోవడంతో ఈ బాగోతం డొంకంతా కదిలింది. చంద్రబాబు అరెస్టు వెనుక ఇంత నిరూ పణ ఉన్నది.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన మద్యం పాలసీలో ఒక లక్ష్యం ఉన్నది. ఒక సదుద్దేశం ఉన్నది. ఆ లక్ష్యసాధనలో అనుకున్న మేరకు విజయం సాధించారు కూడా! ఇందులో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే అంశం లేదు. స్కామ్ జరగ డానికి కూడా అవకాశాలు లేవు. చంద్రబాబు సర్కార్ 2015లో మద్యం దుకాణాలు, బార్లపై విధించే ప్రివిలేజ్ ఫీజును తొల గిస్తూ ఒక రహస్య జీవోను విడుదల చేసింది.ఇందులో దురుద్దేశం ఉన్నది. డబ్బు సంపాదించే లక్ష్యం కనిపిస్తున్నది. మద్యం దుకాణాలు గానీ, బార్లు గానీ వాటి ఏడాది టార్గెట్‌ను మించి అమ్మకాలు సాగిస్తే ఆ అదనపు అమ్మకాలపై ప్రభుత్వాలు ప్రివిలేజ్ ఫీజు వసూలు చేసేవి. ప్రభుత్వానికి ఇదొక ఆదాయ వనరుగా ఉండేది. చీకటి జీవో ద్వారా చంద్రబాబు ఆ ఫీజును మాఫీ చేశారు. తద్వారా నాలుగేళ్లలో ఖజానాకు 5 వేల కోట్లు నష్టం జరిగిందని అంచనా!ఖజానాకు గండి పడినందువలన ప్రైవేట్ వ్యాపారులు లాభపడ్డారు. తమకు లాభాలు తెచ్చిపెట్టే నిర్ణయాన్ని తీసుకు న్నందుకు ప్రైవేట్ వ్యక్తులు లంచాలు చెల్లించే అవకాశం ఉంటుందా? ఉండదా? దాన్ని స్కామ్ అంటారా, లేదా? అట్లాగే 2014-2019 మధ్యకాలంలో 200 రకాల దిక్కుమాలిన బ్రాండ్లు రంగప్రవేశం చేశాయి. దీనివల్ల లాభాలు పొందింది డిస్టిలరీల వాళ్లు! ఏపీకి మద్యం సరఫరా చేస్తున్న 20 డిస్టిలరీలలో 14 చంద్రబాబు హయాంలో అనుమతి తెచ్చుకున్నవేనని సమా చారం. మిగిలిన ఆరు వేర్వేరు సమయాల్లో అనుమతి పొందాయి.జగన్ అనుమతించిన డిస్టిలరీ ఒక్కటి కూడా లేదు. ఈ విషయాలను పరిశీలించినప్పుడు ఎవరిది పారదర్శక విధా నమో, ఎవరిది కుంభకోణ విధానమో గ్రహించడం బ్రహ్మ విద్యేమీ కాదు. ప్రస్తుత లిక్కర్ కేసు నమోదు వెనుక రాజకీయ దురుద్దేశా లున్నాయని పిటిషనర్లు ప్రాథమికంగా రుజువు చేయగలిగారని సర్వోన్నత న్యాయస్థానం కూడా శుక్రవారం నాడు వ్యాఖ్యానించినట్టు వార్తలు వచ్చాయి. సాక్షులనూ, సహ నిందితులనూ ఫలానా విధంగా వ్మాలం ఇవ్వాలని ఒత్తిడి చేయడం గానీ, బెదిరించడం గానీ, ప్రలోభపెట్టడం గానీ చేయవద్దని ఏపీ సీఐడీని సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించింది.రిమాండ్ రిపోర్టుల పేరుతో స్వీయ కవితల్ని ప్రచారం చేస్తున్నారని వినిపిస్తున్న ఆరోపణలకు సుప్రీం వ్యాఖ్యలు బలం చేకూర్చి నట్లయింది. అసలు స్కామ్‌కు అవకాశమే లేనిచోట ఏదో తవ్వి తీస్తామని షో నడపడం వెనుక అసలు ఉద్దేశం వేరు. ఈ పేరుతో కీలక వ్యక్తులను అరెస్టు చేసి, ప్రధాన ప్రతిపక్ష శ్రేణుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయడం మొదటిది. తమ పరిపాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడం రెండవది.కూటమి ప్రభుత్వం ఏడాది పాలన ఓ వైఫల్యాల పుట్ట. అవినీతి విశృంఖలంగా మారింది. చిరువ్యాపారులు 30 పర్సెంట్ 'యెల్లో ట్యాక్స్' కట్టలేక అల్లాడుతున్నారు. చికెన్, మటన్ అమ్మేవాళ్లను కూడా వదిలిపెట్టడం లేదు. జీఎస్టీ దూరని చోటుకి కూడా 'యెల్లో ట్యాక్స్' దూసుకుపోతున్నది. రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతున్నది.

# పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో అందాల భామల సందడి: తుపాకులు పట్టుకుని ఫోజులు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, మహిళలు పిల్లలపై వేధింపుల నివారణ, డ్రగ్స్ కట్టడికి చేపట్టిన చర్యలు, నేరాల నియంత్రణ, నేర నివారణలో ఉపయోగిస్తున్న ఆధునిక శాస్త్ర సాంకేతిక పద్ధతులు తదితర అంశాలపై తెలంగాణా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్టమైన చర్యలపట్ల మిస్ వరల్డ్ కాంటెస్టర్లు సంతృప్తిని వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణకై తెలంగాణా పోలీస్ చేపట్టిన చర్యలకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ పోస్టర్లపై సంతకాలు చేసి పలు మెసేజ్‌లను కూడా రాశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విధానాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు.ముందుగా బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌లకు పోలీస్ అశ్విక దళం, పైపు బ్యాండ్, మోటర్ సైకిల్ రైడర్స్, స్నిప్పర్ డాగ్ స్క్వాడ్‌లతో పోలీస్ శాఖ ఘన స్వాగతం పలికింది. అనంతరం పోలీస్ కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో పోలీస్ శాఖ అమలు చేస్తోన్న పలు విధానాలు, అవి పనిచేసే విధానంపై అందాల భామలకు ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పటిష్టమైన విధానాలవల్ల రాష్ట్రంలో 17 శాతం నేరాలు తగ్గాయని, వివిధ అంశాలలో తెలంగాణా పోలీస్ కు అంతర్జాతీయ అవార్డులు కూడా లభించాయని వారికి చెప్పారు.దేశంలో మరెక్కడా లేని విధంగా ట్రాన్స్ జెండర్ల సేవలను ట్రాఫిక్ విభాగంలో ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. మొత్తం ప్రపంచానికే సవాలుగా మారిన సైబర్ నేరాల నియంత్రణలో అత్యంత ఆధునిక టెక్నాలజీని వాడుతున్నామని, లక్షల సంఖ్యలో ఏర్పాటు చేసిన సీసీ టీవీల వల్ల, రాష్ట్రంలో ఎక్కడ నేరం జరిగినా వెంటనే తగు చర్యలను చేపడుతున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా సేఫ్టీ టూరిజంలో తెలంగాణా అత్యంత సురక్షితమైనది, ఇందుకు తెలంగాణా పోలీస్ చేపట్టిన పటిష్టమైన చర్యలే కారణమని వివరించారు. ఈ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన పోలీసు ఆయుధాల ప్రదర్శన, అక్టోపస్, గ్రే హౌండ్స్, పోలీస్ జాగిలాల ప్రదర్శనలు, పైప్ బ్యాండ్, అశ్విక దళంలను కాంటెస్టర్లు ఆసక్తిగా పరిశీలించారు.సెల్ఫీలను దిగారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను నిరంతరం పరిశీలించే అత్యాధునిక కమాండ్ కంట్రోల్ గదిలో ఏర్పాటు చేసిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, సర్వేలెన్స్ ఫీడ్‌లు, తక్షణమే స్పందించే వ్యవస్థను మిస్ వరల్డ్ కాంటెస్టర్లు స్వయంగా పరిశీలించారు. జీవ ప్రమాణాలు పెంపొందించడం, సురక్షిత టూరిజంకు, రాష్ట్ర అభివృద్ధికి భద్రతా చర్యలు ఎంతటి కీలక పాత్ర వహిస్తాయో తెలంగాణా పోలీస్‌ను ఉదాహరణ చెప్పవచ్చని మిస్ వరల్డ్ కాంటెస్టర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం, మరే రాష్ట్రంలో లేని విధంగా, ట్రాఫిక్ నియంత్రణా చర్యలకు సేవలందిస్తున్న ట్రాన్స్ జెండర్లతో కలసి మిస్ వరల్డ్ కాంటెస్టర్లు ఫోటో దిగారు.

## మద్యం బాబులకు బిగ్ షాక్.. తెలంగాణలో లిక్కర్ ధరలు పెంపు

మొదటిపేజీ తరువాయి

బీర్ల ధరలు భారీగా పెరగడంతో చాలా మంది మందు బాబులు విస్కీ, బ్రాందీకి మారారు. తాజాగా లిక్కర్ ధరలు కూడా పెరగడంతో మద్యం ప్రియులు గగ్గోలు పెడుతున్నారు. ఆదాయం పెంపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం లిక్కర్ రేట్లను సవరించినట్లు తెలుస్తోంది.కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్రంలో బీర్ల ధరలను ప్రభుత్వం 15 శాతం పెంచిన విషయం తెలిసిందే. రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలోని లిక్కర్‌ధరల నిర్ణయ త్రిసభ్య కమిటీ నివేదిక ఆధారంగా ఎక్సైజ్ శాఖ ధరల పెంపు ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు ఇచ్చింది. 15 శాతంగా లెక్కిస్తే ఒక్క బీరు ధర రూ.150 ఉంటే వ్యాట్, ఎక్సైజ్ సుంకంతో కలిపి రూ.180 దాకా పెరగనుంది. ఎక్కువ రేట్లు ఉన్న బీర్లు.. మరింత పెరగనున్నాయి.వాస్తవానికి రాష్ట్రంలో మద్యం ధరలు పెంచొద్దని ముందుగా నిర్ణయం తీసుకున్నప్పటికీ.. పక్క రాష్ట్రాల్లో ధరలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్రంలో మద్యం ధరలను ప్రధానంగా బీర్ల ధరలు పెంచాలని లిక్కర్ కంపెనీలు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తున్నాయి. రాష్ట్ర మద్యం మార్కెట్‌లో దాదాపు 60 శాతం వాటా ఉన్న మల్టీనేషనల్ బీర్ల కంపెనీ తమకు ప్రస్తుతం చెల్లిస్తున్న బేసిక్ ధర మీద కనీసం 30.1 శాతం అదనపు ధర చెల్లించాలని కోట్ చేసింది.

ఈ కంపెనీ డిమాండ్‌నే మిగితా కంపెనీలూ అనుసరించాయి. ఈ నేపథ్యంలోనే త్రిసభ్య కమిటీ కూడా ధరలను 15 నుంచి 19 శాతం పెంచేందుకు నివేదిక ఇవ్వగా.. 15 శాతం బీర్ బేసిక్ ధర పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. తాజాగా లిక్కర్ ధరలను పెంచింది.

## ఉదయం పాతబస్తీ..మధ్యాహ్నం మైలార్ దేవ్ పల్లి..సాయంత్రం చర్లపల్లి..

మొదటిపేజీ తరువాయి

పాతబస్తీ గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఒక్కొక్కరికి రూ.2 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇక ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించింది.

గౌతమ్ నగర్ కు వెళ్లిన మీడియా పైన పోలీసుల పైన మృతుల కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల వివరాలు నోట్ చేస్తుండగా ఆగ్రహంతో సీఐపై దాడి చేశారు మృతుల బంధువులు. మీడియాను కూడా అనుమతించలేదు.

### మైలార్ దేవ్‌పల్లిలో మూడంతస్తు భవనంలో మంటలు

మైలార్ దేవ్‌పల్లిలో మూడంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటల చెలరేగాయి.పెద్దఎత్తున మంటలు ఎగిపపడ్డాయి.మెట్ల దగ్గరే మంటలు చెలరేగడంతో కిందికి దిగే మార్గం లేక భవనంలోని నివాసితులు టెర్రస్ పైకి ఎక్కి సాయం కోసం హాహాకారాలు చేశారు. ప్రమాద సమయంలో దాదాపు50 మంది భవనంలో ఉన్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. మూడు ఫైరింజన్లతో మంటలార్పారు. లాడర్స్ ద్వారా టెర్రస్ పై ఉన్న వారిని కిందికి దించడం పెద్దప్రమాదం తప్పింది.

### చర్లపల్లిలో ఐఓసీ దగ్గర అగ్నిప్రమాదం...

ఆదివారం సాయంత్రం చర్లపల్లి లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ దగ్గర పెట్రోల్ ట్యాంకర్ లో అనుకోకుండా మంటలు చెలరేగాయి. పక్కకు నిలిపేందుకు డ్రైవర్ ప్రయత్నిస్తుండగా..ఫుల్ ట్యాంక్ పెట్రోల్ ట్యాంకర్ తోపాటు మరో గ్యాస్ ట్యాంకర్లకు మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. సకాలంలో ఫైర్ సిబ్బంది స్పందించడంతో మంటలను అదుపులోకి వచ్చాయి.. ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని అక్కడున్న వారంతా ఊపిరి పీల్చుకున్నారు.

## కరెంట్ షాక్ తో 14 గేదెలు మృతి..

## లబోదిబోమంటున్న రైతులు

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఫోన్ చేశారు. గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును సీఎం ఆయనకు వివరించారు. ఎప్పటికప్పుడు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఘటనాస్థలికి మంత్రులు వెళ్లినట్లు చెప్పారు. గుల్జార్‌హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందారు. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులున్నారు. ఆదివారం ఉదయం భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటల్లో చిక్కుకున్న కొందరిని అగ్నిమాపక సిబ్బంది రక్షించి ఉస్మానియా, యశోద (మలక్‌పేట), డీఆర్డీవో అపోలో ఆసుపత్రులకు తరలించారు. విద్యుదాఘాతం వల్లే భవనంలో మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు.

## గుల్జార్ హౌస్ ప్రమాద ఘటన కలచివేసింది: మోదీ

మొదటిపేజీ తరువాయి

**క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారం అందిస్తామన్నారు.గుల్జార్‌హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందారు. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులున్నారు. ఆదివారం ఉదయం భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటల్లో చిక్కుకున్న కొందరిని అగ్నిమాపక సిబ్బంది రక్షించి ఉస్మానియా, యశోద (మలక్‌పేట), డీఆర్డీవో అపోలో ఆసుపత్రులకు తరలించారు. విద్యుదాఘాతం వల్లే భవనంలో మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం.గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు**

## గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటనపై కేసీఆర్ దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి

### ప్రమాద బాధితులకు పార్టీ అండగా ఉంటుంది: కేటీఆర్

గుల్జార్ హౌస్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటన చాలా బాధాకరమని, ఇది తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రమాద బాధితులకు తమ పార్టీ అన్నిరకాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనాస్థలి వద్ద భారాస బృందం అందుబాటులో ఉండి సహాయ కార్యక్రమాలు చేస్తోందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కేటీఆర్.. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి: హరీశ్‌రావు

అగ్నిప్రమాద ఘటన చాలా బాధాకరమని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకున్న కుటుంబాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో, హైదరాబాద్ నగరంలో వరుస అగ్ని ప్రమాద ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో దారుణంగా విఫలమవుతోందన్నారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు వ్యూహం అనుసరించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఆరోపించారు. అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## సంగారెడ్డిలో ఉగ్రమూలాల కలకలం.. పాక్‌కు సమాచారం చేరవేత?

మొదటిపేజీ తరువాయి

ఇటీవల జరిగిన భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధంలో భాగంగా మీడియాలో వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆ గ్రూపుల్లో పోస్టు చేస్తున్నట్లు సమాచారం.

### దేశ వ్యాప్తంగా ఏడుగురు అరెస్ట్.. అంతా అస్సాం వారే

ఆపరేషన్ ఘోస్ట్ సిమ్ లో భాగంగా దేశ వ్యాప్తంగా ఏడుగుర్ని పోలీసులు అదుపులోకి తీసుకోగా, అంతా అస్సాం రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. ఈ ఏడుగురు అనుమానితులు వివిధ రాష్ట్రాల్లో ఉంటూ దేశ సమాచారాన్ని ఎప్పటికప్పుడు పాకిస్తాన్ లోని తమ మిత్రులకు సమాచారం చేరవేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి సంగారెడ్డిలో మకాం వేసిన అస్సాం పోలీసులు తమ దర్యాప్తును అత్యంత గోప్యంగా సాగిస్తున్నట్లు సమాచారం.

## కేంద్రం ఇచ్చిన నిధులపై శ్వేతపత్రం విడుదల చెయ్యాలి: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సర్వాంగ సుందరంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేశాం. త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ కూడా ఆధునికీకరిస్తాం. కరీంనగర్ - తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనులు కూడా త్వరలోనే పూర్తవుతాయి. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఉప్పల్ ఆర్వోబీ పనులు కూడా తొందరగా పూర్తి చేయాలని ఆదేశించాం. తెలంగాణలో జరుగుతున్న పనులకు ఖర్చు చేస్తున్న నిధులన్నీ కేంద్రానివే. తెలంగాణలో రూ.32 వేల 950 కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు చేస్తున్నాం. రూ.750 కోట్లతో సికింద్రాబాద్, రూ. 350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఒక్క ఏడాదిలోనే 5 వేల కోట్ల రైల్వే పనులు చేపట్టాం. ఇంత చేస్తున్నా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు కేంద్రం ఏమీ చేస్తలేదని ఆరోపిస్తున్నారు. లక్షన్నర కోట్లు నేషనల్ హైవే కోసం ఖర్చు చేస్తున్నా.. ఏమీ చేయడం లేదని అనడం దారుణం. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బస్టాండ్లు అభివృద్ధి చేసిందో చెప్పాలి.రాష్ట్రానికి ఇచ్చిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయడానికి మేం సిద్దం..రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమా అని సవాల్ విసిరారు బండి సంజయ్.

# యువత కలల సాకారమే మా ప్రభుత్వ లక్ష్యం

- యువతకు ఉపాధి చూపించడం కోసం జాబ్ మేళాల నిర్వహణ
- రానున్న రోజుల్లో గోదావరిఖని ని సింగరేణి సిటీగా తీర్చిదిద్దుతాం
- యువత ఉపాధి కోసం సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళాల నిర్వహణ భేష్
- గోదావరిఖని మెగా జాబ్ మేళా లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ హర్కర వేణుగోపాల్ మరియు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్
- సింగరేణి జాబ్ మేళాలో 3,000 మందికి ఉపాధి సీఎండి బలరామ్

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత నిరుద్యోగ యువతీ యువకుల కోసం 60 వేల ఖాళీలను గుర్తించి భర్తీ చేయడం జరిగిందని , ఇటువంటి జాబు మేళాల నిర్వహణ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ హర్కర వేణుగోపాల్ పేర్కొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో గోదావరిఖనిలో ఆదివారం మే 18వ తేదీన నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఆయన రామగుండం శాసనసభ్యులు శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , సింగరేణి సిఎండి శ్రీ ఎన్. బలరామ్ తో కలిసి ప్రారంభించారు.



రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో యువత ఉద్యోగ నియామకాల తో పాటు రాజీవ్ యువ వికాసం మరియు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా నైపుణ్యాల ను పెంపొందిస్తూ, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా ప్రభుత్వ సంస్థ సింగరేణి సహకారంతో యువతకి ఉపాధి కల్పించేందుకు గోదావరి ఖని లో నిర్వహించిన ఈ జాబ్ మేళా కోసం హైదరాబాదు నుంచి 100 ప్రైవేట్ సంస్థలని ఇక్కడికి రప్పించిన సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో యువత ప్రపంచంలో ఏ మూలన ఉద్యోగ అవకాశాలు ఉన్నా సరే వాటినిఅందిపుచ్చుకోవాలని ,కేవలం స్థానికంగానే ఉపాధి కోసం ప్రయత్నిస్తే అవకాశాలు తక్కువగా ఉంటాయని వారు పేర్కొన్నారు .రాజీవ్ గాంధీ సివిల్స్ అభయస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి చెందిన యువతకు సివిల్స్ ఆకాంక్షలను సాకారం చేసుకోవడంలో విజయవంతమయ్యామని గుర్తు చేశారు .అలాగే ఒకప్పుడు ప్రముఖ నగరంగా ,పారిశ్రామిక కేంద్రంగా వెలుగొందిన గోదావరిఖని ప్రస్తుతం చిన్న పట్టణ స్థాయికి పడిపోయిందని ,మళ్లీ ఈ పట్టణాన్ని మహా నగరంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని,ముఖ్యంగా సింగరేణి కాలరీస్ తన కార్యకలాపాలను నిర్వహిస్తున్నందున సింగరేణి సిటీగా గుర్తింపు తీసుకొచ్చేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామన్నారు..

సింగరేణి సహకారంతో రానున్న రోజుల్లో నగరంలో పలు కీలక మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు .ప్రతి నిరుద్యోగి కూడా తమకు వచ్చిన అవకాశం వినియోగించుకుంటూ అంచెలంచెలుగా ఎదగాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అభిలాషించారు .

కార్యక్రమంలో సింగరేణి చైర్మన్ మరియు ఎండి శ్రీ ఎన్ బలరాం మాట్లాడుతూ ఉద్యోగం లేని యువత కు సమాజంలో చిన్న చూపు ఉంటుందని , దాన్ని దూరం చేసి వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు జాబ్ మేళా లను ఏర్పాటు చేసినట్లు వివరించారు .రానున్న రోజుల్లో సింగరేణి అన్ని ఏరియాల్లో ఇలాంటి జాబ్ మేళాలను సామాజిక బాధ్యత కార్యక్రమంగా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.అలాగే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణిలో 30 వినూత్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని వివరించారు అలాగే సింగరేణిలో అవినీతి ప్రక్షాళనకు కఠిన చర్యలు తీసుకున్నామన్నారు ముఖ్యంగా శ్రమజీవులైన కార్మికులను మోసగిస్తున్న అక్రమార్కులను కటకటాల వెనక్కి పంపిస్తున్నామని వివరించారు. మున్ముందు కూడా కార్మికులను మాయమాటలతో మోసగించే వారిని, వేధించే వారిని వదిలిపెట్టబోమన్నారు అలాగే సాయంత్రం జాబ్ మేళా ఫలితాలను వెల్లడిస్తూ మొత్తం 5100 మంది యువత హాజరుకాగా అందులో 3029 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు కార్యక్రమంలో గుర్తింపు , ప్రాతినిధ్య, అధికారుల సంఘ నాయకులు రాజ్ కుమార్, సదానందం, నరసింహులు , ఏరియా జీఎం లలిత్ కుమార్ మాట్లాడారు .

జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి ముఖ్య అతిథులు శ్రీహర్కర వేణుగోపాల్ శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , శ్రీ ఎన్. బల రామ్ నియామక పత్రాలు అందజేశారు .హైదరాబాద్ కంపెనీలను గోదావరిఖనికి తీసుకువచ్చి తమ పిల్లలకి ఉద్యోగ అవకాశాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు

## ఉస్మానియా ఆస్పత్రిలో ఉప ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి బాధితులనుపరామర్శించినఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్



పాత బస్తీ అగ్ని ప్రమాద బాధితులను
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్, ఏంఐఏం ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ ఉస్మానికియా వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రులు మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించారు.. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

గుల్జార్ హౌస్ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందని అధికారులు భావిస్తున్నట్లు తెలిపారు.

# హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించి మిస్ వరల్డ్ కాంటెస్టెర్లు

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, మహిళలు పిల్లలపై వేధింపుల నివారణ, డ్రగ్స్ కట్టడికి చేపట్టిన చర్యలు, నేరాల నియంత్రణ, నేర నివారణలో ఉప యోగిస్తున్న ఆధునిక శాస్త్ర సాంకేతిక పద్ధతులు తదితర అంశాలపై తెలంగాణా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్టమైన చర్యలపట్ల మిస్ వరల్డ్ కాంటెస్టర్లు సంతృప్తిని వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణకై తెలంగాణా పోలీస్ చేపట్టిన చర్యలకు తమ సంపూర్ణ మద్దతు తెలియ చేస్తూ పోస్టర్లపై సంతకాలు చేసి పలు మెసేజ్ లను కూడా రాసారు. 107 దేశాల మిస్ వరల్డ్ కాంటెస్టర్లు నేడు బంజారా హిల్స్ లోని తెలంగాణా ఇంటిగ్రేటెడ్ కమండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి, రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విధానాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. బంజారాహిల్స్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరుకున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ లకు పోలీస్ అశ్విక దళం, పైపు బ్యాండ్, మోటర్ సైకిల్ రైడర్స్, స్నిప్పర్ డాగ్ స్క్వాడ్ లతో పోలీస్ శాఖ స్వాగతం పలికింది. పోలీస్ కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో ఈ కాంటెస్టర్లకు పోలీస్ శాఖ అమలు చేతున్న పలు విధానాలు, అవి పనిచేసే విధానంపై ప్రసెంటేషన్ ద్వారా వివరించారు.




రాష్ట్ర ప్రభుత్వ పటిష్టమైన విధానాలవల్ల రాష్ట్రంలో 17 శాతం నేరాలు తగ్గాయని, వివిధ అంశాలలో తెలంగాణా పోలీస్ కు అంతర్జాతీయ అవార్డులు కూడా లభించాయని వివరించారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ట్రాన్స్ జెండర్ల సేవలను ట్రాఫిక్ విభాగం లో ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. మొత్తం ప్రపంచానికే సవాలుగా మారిన సైబర్ నేరాల నియంత్రణలో అత్యంత ఆధునిక టెక్నాలజీ ని వాడుతున్నామని, లక్షల సంఖ్యలో ఏర్పాటు చేసిన సీసీ టీవీల వల్ల, రాష్ట్రంలో ఎక్కడ నేరం జరిగినా వెంటనే తగు చర్యలను చేపడుతున్నామని చెప్పారు. ముఖ్యంగా సెఫిటీ టూరిజంలో తెలంగాణా అత్యంత సురక్షితమైనది , ఇందుకు తెలంగాణా పోలీస్ చేపట్టిన పటిష్టమైన చర్యలే కారణమని వివరించారు. దీని అనంతరం, తెలంగాణా పండగలు, సంస్కృతీ, సంప్రదాయాలను కళ్ళ ముందించేలా శాస్త్రీయ నృత్య ప్రదర్శన జరిగింది. ఈ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన పోలీసు ఆయుధాల ప్రదర్శన, ఆక్టోపస్, గ్రే హౌండ్స్, పోలీస్ జాగిలాల ప్రదర్శనలు, పైప్ బ్యాండ్, అశ్విక దళం లను కాంటెస్టర్లు ఆసక్తిగా పరిశీలించారు. సెల్ఫీలను దిగారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను నిరంతరం పరిశీలించే అత్యాధునిక కమాండ్ కంట్రోల్ గదిలో ఏర్పాటు చేసిన ఆధినిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, సర్వేలెన్స్ ఫీడ్ లు, తక్షణమే స్పందించే వ్యవస్థను మిస్ వరల్డ్ కాంటెస్టర్లు స్వయంగా పరిశీలించారు. జీవన్న ప్రమాణాలు పెంపొందించడం, సురక్షిత టూరిజంకు, రాష్ట్ర అభివృద్ధికి భద్రతా చర్యలు ఎంతటి కీలక పాత్ర వహిస్తాయో తెలంగాణా పోలీస్ ను ఉదాహరణ చెప్పవచ్చని మిస్ వరల్డ్ కాంటెస్టర్లు అభిప్రాయం వ్యక్తం చేసారు. అనంతరం, మరే రాష్ట్రంలో లేని విధంగా, ట్రాఫిక్ నియంత్రణా చర్యలకు సేవలందిస్తున్న ట్రాన్స్ జెండర్లతో కలిసి మిస్ వరల్డ్ కాంటెస్టర్లు ఫోటో దిగారు,

## కొత్త రోడ్ల పనులను పరిశీలించిన కార్పొరేటర్ C N రెడ్డి



జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ లోని రహమత్ నగర్ ATM opp లేన్ ప్రాంతాల్లో GHMC అధ్వర్యంలో ?. 62 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న కొత్త రోడ్ల పనులను ఆదివారం రోజున కార్పొరేటర్ C N రెడ్డి పరిశీలించారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన మొఖీమ్



ఆర్మూర్ పట్టణంలోని ప్రైమ్ ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న భూమేశ్వర్ అను వ్యక్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ రక్తం అవసరం అని ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని బిస్లరీ వాటర్ డీలర్ అబ్దుల్ మొఖీమ్ కి సమాచారం తెలుపగ మొఖీమ్ వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.ఉదయం ఆర్మూర్ దగ్గర ప్రయివేటు బస్సు బండి డీ కొనగ నిజామాబాద్ జిల్లా శెట్పల్లి గ్రామానికి చెందిన భూమేశ్వర్ అను వ్యక్తి కాలు 4 చోట్ల విరగగా ఆర్మూర్ పట్టణంలోని ప్రైమ్ ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చేర్చగా అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ 4 యూనిట్ల రక్తం ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్స్ కోసం వెతుకుతూ ఆర్మూర్ లో 2 యూనిట్ల రక్తం దొరకగా మిగతా 2 యూనిట్ల కోసం ఉదయ్ కుమార్ (మెట్పల్లి)ని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలో ఇద్దరు ఎ పాజిటివ్ డోనర్స్ తో రక్తం ఇప్పించడం జరిగింది.అనుకోని ప్రమాదం వల్ల గాయపడిన భూమేశ్వర్ తొందరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన లిఅబ్దుల్ మొఖీమ్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## తిరంగా యాత్రకు బీజీపీ సంపూర్ణ మద్దతు

**- బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 18 :**
ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని, తిరంగా యాత్రకు బీజీపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి పేర్కొన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ దేశ భద్రత కు అంకితమైన మన భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం పట్ల గర్వంగా గౌవరంగా భావిస్తున్నానన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శక్తి వంతమైన నాయకత్వం లో భారత్ తమ ప్రజల రక్షణ కోసం ఎటువంటి అపాయాన్ని కూడ భరించదని అవసరమైతే సమర్తవంతగా ప్రతి స్పందించగలదని మరోసారి ప్రంపంచానికి చాటి చెప్పిందని తెలిపారు. ఈ విజయనికి కారకులైన ప్రతి జవాన్ కు వారి కుటుంబాలకు ఇందూరు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ గా తాము దేశ భద్రతను అత్యునత ప్రాధాన్యత గా తీసుకుంటామన్నారు. దేశ శత్రువులకు గట్టి బుద్ధి చెప్పిన ఆపరేషన్ సిందూర్
విజయవంతంగా పూర్తికావడం భారతదేశానికి గర్వకారణమని, ఈ నేపథ్యంలో జాతీయ గౌరవాన్ని స్మరించుకునేలా సోమవారం ఇందూరు పట్టణంలో “సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ” ఆధ్వర్యంలో నిర్వహించనున్న తిరంగా యాత్రకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి వెల్లడించారు. “భారత సైన్యం చరిత్రలో మరో గర్వకారణమైన ఘట్టంగా నిలిచిన ఆపరేషన్ సిందూర్ దేశానికి గౌరవాన్ని తెచ్చిందని తెలిపారు. ఈ విజయం వెనుక ఉన్న సైనికుల ధైర్యం, దేశభక్తి పట్ల ప్రతి పౌరుడిలో గౌరవం కలగాల్సిన అవసరం ఉందన్నారు. మన యువతలో జాతీయతను ప్రేరేపించాలనే సంకల్పంతో ఈ తిరంగా యాత్రను బీజేపీ సంపూర్ణంగా సమర్థిస్తుందని తెలిపారు. పైల్గాం ఘటనలో ఉగ్రవాదులు భారతీయుల పై చేసిన దారుణ హత్యలు దేశం మర్చి పోదన్నారు. ఈ యాత్రలో జిల్లా వ్యాప్తంగా బీజేపీ నేతలు, బీజేవైఎం కార్యకర్తలు, మహిళా మోర్చా సభ్యులు, విద్యార్థి సంఘాలు, వివిధ సామాజిక సంఘాలు, జవాన్ల కుటుంబ సభ్యులు, మాజీ సైనికులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ప్రతి భారతీయుడు ఈ యాత్ర లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మినారాయణ,రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, కార్పొరేటర్ ప్రమోద్, మాస్టర్ శంకర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, ఓం సింగ్, అంబదాస్ రావు, మల్లేష్ గుప్తా,అమంద్ విజయ్ కృష్ణ, బూపతి,కస్తూరి కృష్ణ, కిషన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు ఇక్కడ..మరి నీళ్లు ఎక్కడికి...

**- ముందుగా స్థానిక రైతులకు సాగునీరు ఇచ్చిన తర్వాతనే**

**- ఇతర జిల్లాలకు తరలించాలి...రేపాకుల శ్రీనివాసరావు**

**పినపాక (మన వెలుగు) మే 18 :**
అశ్వాపురం మండలం రామచంద్రాపురం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలోని అశ్వాపురం



మండలంలో రైతులకు సాగునీటి వనరుగా నిర్మించిన సీతారామ ప్రాజెక్టు నీళ్లు ముందుగా భద్రాద్రి జిల్లాలోని చెరువులు నింపిన తర్వాతనే ఇతర జిల్లాలకు నీళ్లు తీసుకుపోవాలని ముందుగా అశ్వాపురం మండలంలోని చెరువులన్నీటికి నీళ్లు ఇచ్చిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు తరలించాలని అలాగే అశ్వాపురం మండలంలోని కాకతీయులు నిర్మించినటు వంటి అతి పెద్ద చెరువు అయినటువంటి తుమ్మలచె రువుకు పైపులైను వేసి నీళ్లు తరలించాలని డిమాండ్ చేశారు ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించాలని చూస్తే తుమ్మల చెరువు సాగునీటి ఆయకట్టు రైతులందరిని మిగతా రైతు సంఘాలని కలుపుకొని స్థానిక రైతంగానికి సీతారామ ప్రాజెక్టు సాగు నీరు ఇచ్చేవరకు ప్రభుత్వంపై పోరాట రూపంలో ముందుకెళ్తామని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి స్థానిక రైతంగానికి సీతారామ ప్రాజెక్టు నీళ్లు వచ్చేవరకు పోరాటం నిర్వహిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు అశ్వాపురం మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాయం నరసింహారావు మండల కమిటీ సభ్యులు దండి రాములు పగడాల అశోక రెడ్డి బద్దం సింగిరెడ్డి రైస్ సంఘం నాయకులు మండేపూడి సాంబశివరావు వెంకన్న మోకాళ్ళ రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గునిగంటి బుచ్చయ్య గౌడ్ కుటుంబానికి పరామర్శ

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే18 :**
మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండం రాజు పల్లి గ్రామానికి చెందిన గునిగంటి రాజన్న గౌడ్, మోహన్ గౌడ్,జగన్ గౌడ్,కమలాకర్ గౌడ్ ల తండ్రి గునిగంటి బుచ్చయ్య గౌడ్ ఇటీవల



మరణించగా వారి స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు డోర్నకల్ మాజీ శాసన సభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ వారి వెంట బి ఆర్ ఎస్ నాయకులు చెక్కల శ్రీను, విఠోభ,శ్రీశైలం. శంకర్ వెంకటేష్,వెంకన్న,యాకన్న తదితరులు పాల్గొన్నారు

# దళితులు సేద్యం చేసుకుంటున్న భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా



జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లని 15 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న దళిత కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసు బుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని హన్మామాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లో సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూములను పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గత 70,80 సంవత్సరాలుగా దళితులు ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకొని బతుకు తున్నారని అన్నారు. నాటినుండి అనేకమార్లు ప్రభుత్వానికి పట్టా సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నారని కానీ నేటికీ పట్టా సర్టిఫికెట్లు ఇవ్వలేదని ఇప్పటికైనా వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జియంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,సాగు దారులు మూడుగుల రాజు,మూడుగుల బాల్ నర్సింహ,బండారి ఉప్పలయ్య, సింగారం బిక్షపతి, మూడుగుల ఉప్పలయ్య,సింగారం జహంగీర్, మూడుగుల పరమేష్,బండారి ప్రభాకర్, మూడుగుల మహేష్ ,మూడడుగుల లింగం తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట నూతన ఏసీపి నీ మర్యాదపూర్వకంగా కలిసిన బి.ఆర్.ఎస్ నాయకుడు మాట్ల రాజ్ కుమార్




- తమ వృత్తికి వన్నెతెస్తూ ప్రజాస్వామ్య యుతంగా ముందుకు నడుస్తూ ఏసీపి గా మంచి పేరు పొందాలి

కాజీపేట ఏసీపి పింగిలి ప్రశాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకుడు హుజురాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ మాట్ల రాజ్ కుమార్.. మాట్ల రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరికీ సమాన న్యాయాన్ని అందజేస్తూ నియమ నిబంధనలను అనుసరించి తమ విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతలను కాపాడాలని కోరినారు. అదే విధంగా తమ వృత్తికి వన్నెతెస్తూ ప్రజాస్వామ్య యుతంగా ముందుకు నడుస్తూ ఆదర్శవంతమైన ఏసిపి గా పేరు పొందాలని ఆశాభావం వ్యక్తం చేసినారు. చట్టబద్ధంగా న్యాయానికి ప్రతిరూపంగా నిలుస్తూ హనుమకొండ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజల యొక్క ఆదరాభిమానాలను ఎల్లప్పుడూ చూరగొనాలని ఆకాంక్షించినారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల



జనసముద్రం న్యూస్ బీబీనగర్ పి ఆర్ జి గార్డెన్ లో జియాపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వరుగంటి పద్మ – సంజీవ గౌడ్ దంపతుల కుమారుడు శ్రీకాంత్ గౌడ్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్,బాలకృష్ణ గౌడ్,గ్రామ మాజీ సర్పంచ్ కుమార్,నాయకులు పిట్టల అశోక్,మంచాల నరహరి దేవరకొండ శ్రీనివాస్,దుదిల్ల శ్రీరాములు,జె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు పట్టణంలోని ఎస్వీఆర్,వినాయక కన్వెన్షన్, తులసీ గార్డెన్స్,జెఎంఎస్,జిపిఆర్,శ్రీ కన్వెన్షన్,ఎఆర్ గార్డెన్స్,ఎంపీటీ,సల్లా గార్డెన్స్,వెంకోబ గార్డెన్స్ లో జరిగిన పలు వివాహ,శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వీరితో పాటు తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,పట్లోళ్ల నర్సిములు,మాజీ కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్,జుబెర్ లాల సీనియర్ నాయకులు,యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీరేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల్ మండలం అగ్గనూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీరేష్ గారి



తండ్రి ఇటివలే మరణించడంతో ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వీరితో పాటు తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి స్థానిక నాయకులు తధితరులు పాల్గొన్నారు.

# నా మొక్క నా భాధ్యత....

- హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న.....



మహబూబాబాద్ జిల్లా వరంగల్ పాపద్మస్ బ్లిస్ కన్వర్షన్ హాల్లో జరిగిన చిలుముల్ల సుధాకర్ భాగ్య కుమార్తె హిమ బిందు. సంజు ల పెళ్లి వేడుకల్లో మనుకోట నుంచి వెళ్లి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి నూరు వరాల మొక్కలను ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ....... రాబోయే భావితరాల కోసం నా జీవితాన్ని అంకితం చేసి పూర్తి స్థాయిలో మొక్కలు నాటుకుంటు.దీనిలో భాగంగా మొక్కలు నాటలని సంకల్పంతో ఈ రోజు వరంగల్ కు వెళ్లి మొక్కలు ఇచ్చానని అన్నారు.ఈ కార్యక్రమంలో జక్కం ఫ్యామిలి.దాసు.ప్రవీణ్.మంజుల సుజాత. దైద స్రవంతి. అఖిల్.తరుణ్.వర్ష.దీప.పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉపాధ్యాయులకు అయిదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం




ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులందరికీ అనగా పీఎస్ హెచ్ఎం,ఎస్జీటీస్ అందరికీ ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం జడ్పిహెచ్ఎస్ బాయ్స్ పెద్దముల్ స్కూల్ నందు నిర్వహించబడును ఈ శిక్షణలో అన్ని సబ్జెక్టుల ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం మరియు అభ్యసన ఫలితాలపై బోధనలో మెలకువలు పై శిక్షణ ఇవ్వబడును కావున మండలంలోని ఉపాధ్యాయులు అందరూ తేదీ మే 20 నుండి 24 వరకు జరిగే వరకు శిక్షణ కార్యక్రమానికి హాజరుకాగలరని పెద్దెముల్ మండల విద్యాధికారి నర్సింహరావు పత్రిక ప్రకటనలో తెలియజేసారు.

# తాండూరు పట్టణంలో జరిగిన పలు వివాహది శుభకార్యాలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి



ఈరోజు తాండూరు పట్టణంలో జరిగిన పలు శుభకార్యాలతో పాటు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పీ శ్రీశైల రెడ్డి వీరితో పాటు బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తూర్పు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్స్ లో మహబూబాబాద్ సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాధుల శ్రీనివాస్ కుమారుడు ఆకాష – అమృత ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ వారితో పాటు ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మరియు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ కూడా ఉన్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,మండల అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## నేడు చారిత్రక ప్రదేశాలు, మ్యూజియాల్లో ఉచిత ప్రవేశం

ఆదివారం అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఉన్న అన్ని చారిత్రక ప్రదేశాలు, మ్యూజియాలలో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు భారత పురావస్తు సర్వే సంస్థ (%ూూ×%) ప్రకటించింది. దేశ చరిత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి, చరిత్ర గొప్పదనాన్ని తెలియజేయడానికి దేశవ్యాప్తంగా అత్యంత విలువైన పురావస్తు కళాఖండాలు ఉన్న 52 మ్యూజియాల్లో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తమ పరిధిలో ఉన్న 3,698 చారిత్రక ప్రదేశాల్లోనూ ఈ సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు.

దేశరాజధానిలో ఉన్న తాజ్‌మహల్, ఎర్రకోట, తెలంగాణలోని చార్మినార్, గోల్కొండ, ఇటీవల వారణాసిలో ప్రారంభించిన మాన్ మహాన్ అబ్జర్వేటరీలోని వర్చువల్ ఎక్స్‌పీరియన్షియల్ మ్యూజియం వంటి ప్రదేశాలను నేడు ప్రజలు ఉచితంగా సందర్శించవచ్చని అధికారులు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే

చిన్నశంకరంపెట మండలం బాగిర్తిపల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సూళ్ల సిద్ధిరాములు కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు భవిష్యత్తుకు ఉత్తమ కోర్సులు ఎన్నుకోవాలి

- చైతన్య లో ఎమ్సెట్ కెరీర్ మార్గదర్శకత్వం పై కౌన్సెలింగ్
- అవగాహన కార్యక్రమానికి మంచి స్పందన





విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు ఉత్తమ కోర్సులను ఏంచుకొని ముందుకు సాగాలని విద్యావేత్తలు సూచించారు.ఇంటర్ తరువాత ఏమిటీ..?ఎంసెట్ కౌన్సెలింగ్ పై శిక్షణ ఆదివారం హిందూ ధార్మిక పరిషత్ వారు చైతన్య జూనియర్ కళాశాల తాండూరులో ప్రత్యేక అవగాహన కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యావేత్త పర్యాద రామకృష్ణ మాట్లాడుతు ఇంటర్ తరువాత ఎలాంటి కోర్సులనీ ఎంపిక చేసుకోవాలి,గ్రామీణ విద్యార్థులకు అందుబాటులో ఉన్న కోర్సుల సమాచారంపై ప్రత్యేక అవగాహన కల్పించారు.విద్యార్థులు ఉన్న సందేహాలను నివృత్తి చేసారు.ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక పరిషత్ కో కన్వీనర్ నరెంధర్ సభ్యులు పటేల్ విజయ్ కుమార్,ఓం ప్రకాష్ సోమాని,చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి,ప్రిన్సిపాల్ జగ్జీవన్ రెడ్డి విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# వరికపూడిశెల పూర్తి చేస్తేనే రాజకీయాలు..!

- లేకుంటే జీవితంలో రాజకీయాలు మాట్లాడను..!
- దద్దమ్మ రాజకీయాలు మానుకో పిన్నెల్లి..!
- రెచ్చగొడితే ఖబడ్దార్ నేనేంటో చూపిస్తా..!
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి ఫైర్..!

పల్నాడు ప్రజల జీవనాడి, ఏడు దశాబ్దాల కల వరికపూడిశెలను పూర్తి చేయకుంటే తన జీవితంలో రాజకీయాలు మాట్లాడను అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. ఆదివారం పట్టణంలోని స్థానిక నెహ్రూ నగర్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చగా ఉన్న పల్లెల్లో వైసీపీ మూకలు రాజకీయ చిచ్చు రేపుతూ.., శునకానందం పొందుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. వరికపూడి శెల పూర్తి చేస్తానని చెప్పి.., ఎన్నికల ఐటెం గా 15 సంవత్సరాలు రాజకీయ పబ్బం గడిపి.. పుట్టిన గడ్డకు.., నియోజకవర్గ ప్రజలకు రామకృష్ణారెడ్డి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును పూర్తి చేయకుంటే రాజకీయ సన్యాసం అని చెప్పిన పిన్నెల్లి.., మాటమార్చి.. శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారని .., ఆ పని స్కూల్ పిల్లలు సైతం చేయగలరని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం హయాంలో వరికపూడిశెల ఫేజ్ – 1, ఫేజ్ – 2 లను పూర్తి చేసి..., పల్నాడు ప్రజలకు సాగు,తాగు నీరు అందించి.., దాహార్తిని తీరుస్తామని భరోసా ఇచ్చారు.

**నా సహనాన్ని పరీక్షిస్తే ఊరుకోను..!**



# కేన్స్‌లో ఏంజెలినా మెరుపులు

తారల సందడితో కోలాహలంగా 78వ కేన్స్ చిత్రోత్సవాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. నాలుగు రోజులుగా ఘనంగా జరుగుతున్న ఈ వేడుకలో ప్రపంచవ్యాప్తంగా పలువురు తారలు స్టైలిష్‌గా కనిపిస్తూ సినీ ప్రియులను ఆకట్టుకున్నారు. ఎంబ్రాయిడరీ స్ట్రాప్‌లెస్ గౌను ధరించి రెడ్ కార్పెట్‌పై అద్భుతంగా కనిపించింది ప్రముఖ హాలీవుడ్ నటి ఏంజెలినా జోలీ. ఈమెతో పాటుగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయెన్సర్ నాన్సీ త్యాగి స్వయంగా 700గంటల పాటు డిజైన్ చేసిన దుస్తులు ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. చేత్తో వేసి పూలతో అలంకరించిన ఫెమినైన్ సిల్హోట్‌లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గతేడాది కేన్స్‌లో మెరిసిన ఈమె రెండోసారి కూడా రావడం విశేషం. అనుపమ్‌ఖేర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'తన్వీ' చిత్రం కేన్స్‌లో ప్రదర్శితమైంది. ఈ నేపథ్యంలోనే ఇందులో కీలక పాత్రలో నటించిన యువ నటి శుభాంగి తెల్లని ముత్యాలతో కూడిన ఎంబెండెడ్ గౌనులో మెరిసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. కేన్స్ చిత్రోత్సవాల్లో 'ఎడింగ్టన్' అనే సినిమాను ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు నిలబడి చప్పట్లు కొట్టారు. దీంతో భావోద్వేగానికి గురైన ప్రముఖ హాలీవుడ్ నటుడు జోక్విన్ ఫెనిక్స్ కన్నీటి పర్యంతమయ్యారు. దర్శకుడు అరీ అస్టర్, హాలీవుడ్ నటీనటులు, ఎమ్మాస్టోన్, పెడ్రో పాస్కల్, ఆస్టిన్ బట్లర్ ఈ రెడ్ కార్పెట్ ప్రదర్శనలో మెరిశారు. ఈ సందర్భంగా దర్శకుడు అరి ఆస్టర్ మాట్లాడుతూ.. "నేను ఈ రోజు ఇక్కడ ఉండటం చాలా ఆనందంగా ఉంది. నా కల నిజమైంది. నన్ను ఇక్కడ వరకు తీసుకొచ్చినందుకు మీ అందరికీ ధన్యవాదాలు" అంటూ చెప్పుకొచ్చారాయన. కరోనా నాటి పాశ్చాత్య నేపథ్యం, న్యూమెక్సికో పట్టణంలో చోటుచేసుకున్న రాజకీయ అంశాల ఆధారంగా రూపొందిన చిత్రమే 'ఎడింగ్టన్'. ఇందులో హాలీవుడ్ నటీనటులు ఎమ్మాస్టోన్, పెడ్రో పాస్కల్, ఆస్టిన్ బట్లర్ కీలకపాత్రలు పోషించారు. ఈ సినిమా జులై 18న అమెరికాలో విడుదల కానుంది.



# సంక్రాంతికి రఫ్ఫాడించేద్దాం...

ముచ్చటగా మూడోసారి కలిసి తెరపై సందడి చేయనుంది చిరంజీవి – నయనతార జోడీ. ఈ కలయికని శనివారం ఓ ప్రత్యేకమైన వీడియోతో అధికారికంగా ప్రకటించింది చిత్రబృందం. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత ఈ జోడీ కలిసి నటిస్తున్న మరో సినిమా ఇదే. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే ప్రారంభమైన సంగతి తెలిసిందే. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు కలిసి రూపొందిస్తున్నాయి. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మాతలు. వచ్చే సంక్రాంతికి విడుదల కానున్న ఈ సినిమాలో ఇద్దరు కథానాయికలకి చోటుందని సమాచారం. చిరు సరసన ప్రధాన కథానాయికగా నయనతార నటించనున్నారు. చిత్రబృందం విడుదల చేసిన ప్రత్యేకమైన వీడియోలో కథానాయిక నయనతార... చిరంజీవితో కలిసి నటిస్తున్న విషయాన్ని ప్రకటిస్తూ, దర్శకుడు అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి రఫ్ఫాడించేద్దాం...' అన్నారు. సినిమా ప్రచార కార్యక్రమాలకు దూరంగా ఉండే నయనతార, ఈ వీడియోతో సందడి చేయడం అందరి దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షించింది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: సమీర్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైన్: ఎ.ఎస్.ప్రకాశ్ కూర్పు: తమ్మిరాజు.

# విడుదలకు సిద్ధమైన సినిమాను ఆపేద్దామన్నారు .. కానీ: విజయ్ దేవరకొండ

తాను నటించిన ఓ సినిమాని విడుదల చేయకుండా ఆపేద్దామని నిర్మాతలు అనుకున్నారని విజయ్ దేవరకొండ తెలిపారు. సంగీత దర్శకుడి మార్పుతో సినిమాపై నమ్మకం కలిగి రిలీజ్ చేసినట్టు చెప్పారు. కొత్త మూవీ 'కింగ్డమ్' ప్రమోషన్స్‌లో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఆ విషయాలు పంచుకున్నారు. ఆ చిత్రం మరెదో కాదు 'టాక్సీవాలా' "దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ 'టాక్సీవాలా' స్క్రిప్టు వినిపిస్తున్నప్పుడే బాగా నవ్వుకున్నా. వెంటనే సినిమా చేసేద్దాం అని చెప్పా. ప్రతి సన్నివేశం చిత్రీకరణ పూర్తయ్యాక మానిటర్‌లో అవుట్‌పుట్ చూసినప్పుడూ నవ్వులే. ఎడిటింగ్ పూర్తయింది. సినిమా విడుదలకు సిద్ధంగా ఉన్న సమయంలో.. నేను చెన్నైలో 'నోటా' మూవీ షూటింగ్‌లో ఉన్నా. 'టాక్సీవాలా' ఫైనల్ అవుట్‌పుట్ చూసిన నిర్మాతలు నాకు ఫోన్ చేసి వెంటనే హైదరాబాద్ రమ్మన్నారు. వాళ్ల వాయిస్‌లోని సీరియస్‌నెస్ అర్థమైంది. ఏం జరిగిందోనని టెన్షన్ పడ్డా. హైదరాబాద్ రాగానే అల్లు అరవింద్ గారిని కలిశా. 'ఇది వర్కౌట్ కాదు. ఆపేద్దాం. తదుపరి సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేద్దాం' అని అన్నారు. నేను షాక్ అయ్యా. మరోసారి చూద్దాం సర్ అని విజ్ఞప్తి చేశా. అలా సినిమా చూసిన నాకూ నవ్వు రాలేదు. సినిమా జానర్‌కు నేపథ్య సంగీతం పూర్తిభిన్నంగా ఉండడమే దానికి కారణం. 'నేను, దర్శకుడు మరో మ్యూజిక్ డైరెక్టర్‌ని సెట్ చేస్తాం. సమయం ఇవ్వండి' అని అరవింద్ సర్‌కి చెప్పా. సంగీత దర్శకుడు జేక్స్ బెజోయ్‌ని కలిసి సినిమా నేపథ్యం వివరించాం. అతడి నేపథ్య సంగీతం సినిమా విజయానికి కారణమైంది" అని విజయ్ పేర్కొన్నారు.



# విజయ్ సేతుపతితో విశాల్: ఫొటో షేర్ చేసిన నటుడు

విజయ్ సేతుపతి తో తాను కలిసి దిగిన ఫొటోను పంచుకుంటూ విశాల్ ఆనందం వ్యక్తం



చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. "నా స్నేహితుడు విజయ్ సేతుపతిని చాలాకాలం తర్వాత చెన్నై విమానాశ్రయంలో కలిశా. అతడిని ఎప్పుడు కలిసినా ఆనందమే. ఎంతో ఉత్సాహంగా ఉంటాడు. కొన్ని నిమిషాలపాటే మేం మాట్లాడుకున్నా అదెంతో బాగుంది" అని పేర్కొన్నారు. విజయ్ సేతుపతికి ఆల్ ది బెస్ట్ చెప్పిన విశాల్.. ఆ నటుడిని త్వరలోనే మరోసారి కలవాలని ఆకాంక్షించారు. తమిళనాడులోని విల్లుపురం జిల్లా కూవాగంలో కొన్ని రోజుల క్రితం నిర్వహించిన అందాల పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాల్.. వేదికపైనే స్పృహ తప్పి పడిపోయిన సంగతి తెలిసిందే. ప్రథమ చికిత్స అనంతరం కోలుకున్నారు. ఆ రోజు మధ్యాహ్నం ఆహారం తీసుకోకపోవడమే అందుకు కారణమని ఆయన టీమ్ చెప్పినట్టు కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. ఆ ఘటన తర్వాత విశాల్ తొలిసారిగా కనిపించడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేశారు. సంక్రాంతికి 'మద గజ రాజ'తో విశాల్ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సేతుపతి నటించిన 'ఏస్' మూవీ ఈ నెల 23న విడుదల కానుంది. తెలుగులో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాలేదు.

# ఇది యముడికి నాకు జరిగే కథ!

'థగ్ లైఫ్'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కమల్‌హాసన్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని మణిరత్నం తెరకెక్కించారు. రాజ్



కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. శింబు, త్రిష, జోజు జార్జ్, అభిరామి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా జూన్ 5న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం చెన్నైలో ఈ చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. "నువ్వు నా ప్రాణం కాపాడినోడివి. ఎవడికీ దొరక్కుండా ఎనక్కి లాగినోడివి. నీ తలరాత.. నా తలరాత ఒకటేరా చిన్నోడు. ఇక మీదట నువ్వు నేను ఒకటే చివరి వరకు" అంటూ కమల్‌హాసన్ డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిరేకెత్తిస్తూ సాగింది. కమల్ ఈ సినిమాలో శక్తిమంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించారు. ఆయన్ని అమితంగా ఇష్టపడే శిష్యుడి తరహా పాత్రలో శింబు కనిపించారు. అయితే గురుశిష్యులుగా మొదలైన ఈ బంధం.. క్రమంగా ఓ బలమైన ప్రతీకార సంబంధంగా మారడాన్ని ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. మరి వాళ్లిద్దరూ శత్రువులుగా మారడానికి కారణమేంటి? వాళ్లిద్దరి మధ్య జరిగిన పోరు ఎలా సాగింది? అందులో ఎవరు పైచేయి సాధించారు? తెలియాలంటే సినిమా చూడాల్సిందే. "ఇది యముడికి నాకు జరిగే కథ. నువ్వా.. నేనా?" అంటూ ట్రైలర్ ఆఖర్లో కమల్ చెప్పిన డైలాగ్ ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్

# వాళ్లు కూడా థ్రిల్ ఫీలయ్యేలా

'నాంది' చిత్రంతో తొలి అడుగులోనే సినీప్రియుల్ని మెప్పించిన దర్శకుడు విజయ్ కనకమేడల. ఇప్పుడాయన నుంచి వస్తున్న కొత్త సినిమా 'భైరవం'. బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ ప్రధాన పాత్లల్లో నటించిన ఈ చిత్రం ఈ నెల 30న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు దర్శకుడు విజయ్. "ఇది 'గరుడన్' సినిమాకి రీమేక్. ఈ కథ నన్ను బాగా ఆకర్షించింది. అలాగే ఒకేసారి ముగ్గురు హీరోలతో కలిసి పని చేసే అవకాశం ఉంది కదా అనిపించింది. అందుకే మరో ఆలోచన లేకుండా ఈ రీమేక్ చేయాలని నిర్ణయించుకున్నా. మాతృకను చూసిన వాళ్లకి కూడా కొత్త అనుభూతిని అందించేలా ఈ కథను మార్పులు చేసి సిద్ధం చేసుకున్నాం. ఓ తెలుగు సినిమాకి కావాల్సిన అన్ని వాణిజ్య హంగులు దీంట్లో కనిపిస్తాయి. మాతృకలో ఉన్న సహజమైన ఎమోషన్‌ను అంతే ప్రభావవంతంగా చూపిస్తూనే.. హీరో పాత్రల్ని నాదైన శైలిలో తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేశా. కచ్చితంగా ఈ సినిమా చూసి ప్రేక్షకులు థ్రిల్‌గా ఫీలవుతారు. ఒరిజినల్ కంటే బాగుందనే అనుభూతిని తప్పక అందిస్తుంది".



### అదే సవాల్‌గా అనిపించింది!

"ఈ చిత్ర ఆరంభంలో ముగ్గురు హీరోల్ని ఒకేసారి హ్యాండిల్ చేయడం కష్టమవుతుందేమోనని భావించా కానీ, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ చక్కటి సహకారం అందించారు. ఇలాంటి మంచి యాక్టర్స్ నుంచి ఒక చక్కటి సినిమా వచ్చినప్పుడు ప్రేక్షకులు తప్పక థియేటర్స్‌కు వస్తారని నమ్మకం ఉంది. ఈ చిత్రం కోసం మేము 14రోజులు రాత్రి పూట చిత్రీకరణ జరిపాం. రోజూ దాదాపు 900మంది సెట్స్‌లో ఉండేవాళ్లు. ఆ ఎపిసోడ్‌ను తెరకెక్కించడం నాకెంతో సవాల్‌గా అనిపించింది".

### అందుకే ఆ పేరు పెట్టాం..

"భైరవం.. అన్నది ఈ కథ నుంచి వచ్చిన టైటిల్. ఈ సినిమాలో ఓ చిన్న ఆధ్యాత్మిక అంశం మిళితమై ఉంది. ఈ కథ జరిగే గ్రామంలో ఒక గుడి ఉంటుంది. దాని క్షేత్రపాలకుడు భైరవుడు. ఆ భైరవుడు అప్పుడప్పుడు బెల్లంకొండ పాత్రను ఆవహిస్తుంటాడు. అలా ఓసారి ఆ పాత్రను ఆవహించినప్పుడు కథలో పెద్ద సంఘర్షణ చోటు చేసుకుంటుంది. అదేంటి? దాని వల్ల ముగ్గురు మిత్రుల జీవితాలు ఎలా మలుపు తిరిగాయి అన్నది ఆసక్తికరం. అందుకే దీనికి ఆ భైరవుడి రూపం నుంచే 'భైరవం' అనే పేరు పెట్టాం".